పెంకు కార్మికులతో కలిసి నినాదాలు చేస్తున్న సీతారామయ్య

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య

బయ్యారం, జనవరి 6 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు జడ సీతారామయ్య అన్నారు. కేంద్రం విధానాలకు నిరసనగా మజ్దూర్ అధికార్ సంఘర్ష్ అభియాన్ (మసా) ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని విజయలక్ష్మి, పూర్ణా, మాతావైష్ణవి టైల్స్ ఫ్యాక్టరీల్లో పని చేస్తున్న కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులు, బడా వ్యాపారస్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలకు సవరణ చేసి, తమ హక్కులను కాలరాస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడంతో దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని తెలిపారు. ప్రభుత్వరంగంలో రిక్రూట్‌మెంట్ దాదాపుగా ఆగిపోయిందన్నారు. 8న హైదరాబాద్‌లో జరిగే కార్మిక ప్రదర్శనలో పెంకు కార్మికులతో పాటు అన్ని వర్గాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే మధార్, సహాయ కార్యదర్శి వీరభద్రం, నాయకులు దుర్గాప్రసాద్, శంకర్, లక్ష్మీనారాయణ, రాజు, రవీందర్, ఉప్పలయ్య, భద్రమ్మ, పద్మ, మోహన్, నర్సింహారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మె

వినతిపత్రం అందిస్తున్న ఏఐటీయూసీ అనుబంధ ఆశ వర్కర్లు

మహబూబాబాద్, ఫిబ్రవరి 6: దేశవ్యాప్తంగా ఈ నెల 16న జరుగనున్న సమ్మెను విజయవంతం చేయాలని సూపర్‌వైజర్లు రత్నకుమారి, పుష్పలీల, రజిని పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పీహెచ్‌సీలో ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లతో కలిసి జిల్లా విస్తరణ అధికారి రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను పరిష్కరించకపోగా, కార్మికులు పోరాడి సాధించుకున్న నాలుగు చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నదన్నారు. లేబర్ కోడ్‌లతో కార్మికుల హక్కులు హరించుకుపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు పెంచాలని, ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏఎంసీ ఎత్తేసి మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ప్రమాద బీమాను వర్తింపజేయాలన్నారు. ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హత ఉన్న వారిని ఏఎన్ఎంలుగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, చంద్రకళ, విజయ, నాగలక్ష్మి, పార్వతి, రమ, ఉపేంద్ర, శారద, యశోద, మహేశ్వరి, రాధాబాయి, విజయ, కల్యాణి పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

గార్ల : ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సీపీఎం కార్యాలయంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు కందునూరి శ్రీనివాస్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, జీ సక్రు, కవిత, హరినాయక్, కృష్ణ రెడ్డి, వెంకన్న, గోవింద్ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

డోర్నకల్, ఫిబ్రవరి 6 : బీజేపీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం కేంద్రాన్ని కోరారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి కనకదుర్గకు ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో ఆరోగ్యశాఖకు నిధులు పెంచాలన్నారు. 8 గంటలు పని విధానాన్ని అమలు చేయాలన్నారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.25,000, పెన్షన్ రూ.10,000 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్రవంతి, అనిత, లక్ష్మి, కనక లక్ష్మి, సువర్ణ, నిర్మల, అనిత పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

ఇనుగుర్తి, ఫిబ్రవరి 6 : నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్ననాగారం, కోమటిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలను అర్హులందరికీ తప్పనిసరిగా అందిస్తామన్నారు. ముదిరాజ్ మహాసభ మండల ఉపాధ్యక్షుడు ముత్యాల అశోక్ మాట్లాడుతూ.. చిన్ననాగారం ఊరచెరువు 27ఎకరాలకు పైగా, మర్రికుంట చెరువు 5 ఎకరాలు, ఎర్రకుంట చెరువు 6 ఎకరాలు కబ్జాకు గురైందని, వీటిపై సమగ్ర విచారణ జరిపి హద్దులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కూరెళ్లి సతీశ్, జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ బైరు అశోక్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్, పార్టీ గ్రామ అధ్యక్షుడు తుమ్మనపల్లి సతీశ్, ఎంపీటీసీలు టీ రజినీకుమార్, కే జగన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

న్యాయం చేయాలని రైతుల ఆందోళన

నెల్లికుదురు, ఫిబ్రవరి 6 : గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి మా భూములు తీసుకున్నారు..కానీ తగినంత నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందిపెడుతున్నది ఆలేరు, నర్సింహులగూడెం, చిన్నముప్పారం గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నర్సింహులగూడెం రోడ్డుపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి తమ భూములు తీసుకుని మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం తీసుకున్న భూములకు వేర్వేరు ప్రదేశాల్లో వేర్వేరుగా పరిహారం చెల్లిస్తున్నారని, తమ భూములకు అతి తక్కువ ధర చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి ఎక్కువ ధర చెల్లించాలని కోరారు. కే శ్రీను, రూపిరెడ్డి గోపాల్ రెడ్డి, కే రమేశ్, రాములు, సురేశ్, నరేశ్, ఎం శ్రీను, వెంకటయ్య పాల్గొన్నారు.



రహదారిపై ఆందోళన చేస్తున్న బాధిత రైతులు

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్

సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, ఫిబ్రవరి 6 : గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారుల శిక్షణ ఇవ్వగా, కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక అధికారులు తమ విధులను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించాలన్నారు. ముందుగా గ్రామ పంచాయతీ సిబ్బందిని సమావేశ పరిచి రోజువారీ కార్యకలాపాలు, సిబ్బంది విధులను అడిగి తెలుసుకోవాలన్నారు. 7 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్ స్పెషల్‌డ్రైవ్‌ను ప్రజల భాగస్వామ్యంతో సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ప్రధానంగా తాగునీరుపై దృష్టి పెట్టాలని, ప్రతి రోజూ నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజలకు తడి, పొడి చెత్త సేకరణపై, ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

భూమి సునీల్‌కు పితృవియోగం

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, ఫిబ్రవరి 6: మండలంలోని అయ్యగారిపల్లికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ భూ సమస్యల సలహాదారుడు, ధరణి కమిటీ సభ్యుడు భూమి సునీల్‌రెడ్డి తండ్రి మేక సంజీవరెడ్డి(70) గుండెపోటుతో సోమవారం హైదరాబాద్‌లో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అయ్యగారిపల్లిలో మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోటలాలయ్య, బీవెంకట్‌రెడ్డి, వడ్లకొండ వీరమల్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరిలో కలుపు నివారణ చర్యలు తీసుకోవాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 6 : వరిలో కలుపు నివారణకు రైతులు స్వయరక్షణ చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ సూచించారు. మంగళవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గడ్డిజాతి కలుపు నివారణకు సైహాలోఫాప్‌పి బులైట్ 200, 300 మిలీ లీటర్లు ఎకరానికి పిచికారీ చేసుకోవాలన్నారు, వెడెల్పు ఆకు కలుపు నివారణకు బిస్‌పైరి బాక్సోడియం 100 మిలీ లీటర్లు ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు. రైతులు చల్ల మధు, విద్యాకర్ రెడ్డి, కొత్తమధు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

బయ్యారం, ఫిబ్రవరి 6: బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎఫ్ఎంఎంసోషల్ సర్వీస్ కోఆర్డినేటర్ చల్లా సమర అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాకతీయ నగర్‌లో సంస్థ ఆధ్వర్యంలో మహిళల సంఘాలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాలికలకు 18ఏండ్లు నిండక ముందే వివాహాలు చేయడం వల్ల అనేక అనర్థాలను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన కోసం అన్ని వర్గాల ప్రజలు పాటుపడాలని సూచించారు. ఆడ పిల్లలకు ఏవైనా ప్రమాదాలు ఎదురైతే 100, 1098 కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో సీసీ రాములమ్మ, వీవో లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సమర

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు ఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ సత్యనారాయణ

సాంకేతికతో నేరాలను ఛేదించాలి

వీసీలో రాష్ట్ర డీజీపీ రవిగుప్తా

మహబూబాబాద్, ఫిబ్రవరి 6 : నూతన సాంకేతికతో నేరాలను ఛేదించాలని రాష్ట్ర డీజీపీ రవిగుప్తా అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లకు సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయం నుంచి ఆయన అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... గ్రేవ్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, ప్రాసిక్యూషన్, మహిళలపై నేరాలు, పోక్సో చట్టం కేసులు, ఎస్సీ, ఎస్టీ, ఎన్డీపీఎస్, తదితర కేసులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్షలో మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీ సత్యనారాయణ, సీసీఎస్ డీఎస్పీ మోహన్, డీసీఆర్బీ సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌తో అధిక దిగుబడి

జిల్లా ఉద్యాన అధికారి సూర్యనారాయణ

సదస్సులో మాట్లాడుతున్న సూర్యనారాయణ

కురవి, ఫిబ్రవరి 6 : ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రైతుకు లాభసాటిగా ఉండే పంటల్లో ఆయిల్‌పామ్ మొదటి వరుసలో ఉంటుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి కే సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో మేక వెంకట్‌రెడ్డి ఆయిల్‌పామ్ తోటలో మంగళవారం రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆయిల్‌పామ్ రైతులు రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మొక్కలకు కావాల్సిన నీరు, ఎరువులు, ఇతర యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. కొత్త గా వేసుకునే రైతుల సందేహాలు నివృత్తి చేశారు. మిగతా పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్ పంటకు పెట్టుబడి తక్కువ.., ఆదాయం ఎక్కువ ఉంటుందన్నారు. ఆయిల్‌పామ్ రైతులు తెగుళ్లు, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కేవీకే మల్యాల శాస్త్రవేత్త రాంబాబు వివరించారు. ప్రస్తుతం మామిడి తోటలు తెల్లపూత దశలో ఉన్నందున ఎలాంటి మందులు పిచికారీ చేయొద్దన్నారు. ఒకవేళ మామిడిపూతలో దోమ కానీ, తెగులు గాని ఉంటే పూత మాడిపోయిన తర్వాత పిచికారీ చేయాలని సూచించారు. ఇంకా పూతరాని తోటలు ఉంటే నీరు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ డివిజన్ ఉద్యాన అధికారి అనితశ్రీ, ఏఈవో పున్నమి, ఆయిల్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

'ఎల్ఎస్‌డీటీ'ని వినియోగించుకోవాలి

కేసముద్రం, ఫిబ్రవరి 6 : నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ హైస్కూల్‌లో ల్యాండ్ సర్వేయర్ డిపెండెంట్ ట్రైనింగ్ (ఎల్ఎస్‌డీటీ) నిర్వహిస్తున్నట్లు సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు. 18 ఏళ్ల నుంచి 35 సంవత్సరాలు కలిగిన యువతకు 90 రోజులపాటు శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణకు వచ్చే విద్యార్థులు తమ తండ్రి లేదా తల్లి ఉపాధి కార్డు, బయోడేటా, ఆధార్, రేషన్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్‌ఫోటోలు తీసుకొని రావాలని సూచించారు. శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. 970 ట4280412, 9908315314కు సంప్రదించాలన్నారు.

'జాతీయస్థాయి నెట్‌బాల్' ల్లో ప్రతిభ

కేసముద్రం, ఫిబ్రవరి 6 : మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని ఐశ్వర్య జాతీయస్థాయి నెట్‌బాల్‌లో తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ మంగళవారం తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బోరవానిలో గత జనవరి 31న జూనియర్ జాతీయ నెట్‌బాల్ ఫాస్ట్ ఫైవ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో తృతీయ స్థానం కైవసం చేసుకుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐశ్వర్యను యాకాంతంగౌడ్, ప్రిన్సిపాల్ చిర్ర నరేశ్, గడ్డమీది నవీన్ కుమార్ , పీఈటీ లక్ష్మణ్, ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి మాటలు వెనక్కి తీసుకోవాలి

కేసముద్రం, ఫిబ్రవరి 6: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అమ్మద్ ఒక ప్రకటనలో కోరారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి మాజీ సీఎంపై సంస్కారం లేకుండా విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. అధికారపక్షం, విపక్షం సమన్వయంతో విమర్శలు చేస్తే బాగుండేదన్నారు. అధికారంలో ఉన్న వాళ్లు ప్రతిపక్షాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరైంది కాదని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి

మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, ఫిబ్రవరి 6 : ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని రక్షించాలని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి వ్యాపారులకు సూచించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పర్యావరణానికి అనుకూలమైన జనపనార, బయోడీగ్రేడబుల్ సంచులను వాడాలన్నారు. నాన్ వెజ్, వెజ్ వ్యాపారులు కస్టమర్లకు టిఫిన్ బాక్సుల వాడకాన్ని అలవాటు చేయాలన్నారు. పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు వ్యాపారులు, వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీహరి, రాజేశ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ క్రాంతి, వ్యాపారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లను వినియోగించొద్దు : మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్

డోర్నకల్, ఫిబ్రవరి 6 : చికెన్ దుకాణాదారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించొద్దని మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ సూచించారు. మంగళవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో చికెన్ దుకాణాదారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. చికెన్ దుకాణాదారులు కోళ్ల వ్యర్థాలను రోడ్లపై పడేస్తే జరిమానా విధిస్తామన్నారు. చికెన్ షాపు లైసెన్స్ కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటీ శుభ్రతకు చికెన్ దుకాణాదారులు సహకరించాలని కోరారు. మున్సిపల్ మేనేజర్ నాగరాజు, ఏఈ బాబు పాల్గొన్నారు.ల

మహబూబాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

ఘనంగా సువార్త సభలు ప్రారంభం

దైవ సందేశం అందిస్తున్న పాస్టర్ పీటర్ విజయ్

డోర్నకల్, ఫిబ్రవరి 6: డోర్నకల్ పట్టణంలో సోమవారం సువార్త సభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జీసెస్ గ్రేస్ టైమ్స్ మినిస్ట్రీ వ్యవస్థాపకుడు పాస్టర్ పీటర్ విజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొని దైవ సందేశం అందించారు. ప్రజల క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు జాన్ మార్క్, ప్రభుదాసు, అబ్రహం, సామ్యేలు, యోహాను, మోహన్‌రావు , భాస్కర్, సత్యం, ప్రభాకర్, బస్వయ్య, శ్రీను, జీవరత్నం, జాకబ్, పవన్, జోన్స్, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం పాలకవర్గం ప్రమాణం

గూడూరు, ఫిబ్రవరి 6 : మండల ఆర్యవైశ్య సంఘం పాలకవర్గం మంగళవారం ప్రమాణ స్వీకారం చేసింది. స్థానిక కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నార్సింగి నర్సింహారావు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా కొండూరి మహేశ్వర్, ఉపాధ్యక్షులుగా నంగునూరి కృష్ణమూర్తి, కొమురెల్లి గౌరీశంకర్, పబ్బా సూర్యప్రకాశ్, కార్యదర్శిగా జూలూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మాదారపు గోపి, కొండూరు ఆనందర్, కోశాధికారిగా దొడ్డ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా మాశెట్టి వెంకటేశ్వర్లు, బీరవెల్లి కృష్ణమూర్తి, తాటికొండ సత్యనారాయణ, వెంకన్న, వజినపల్లి వెంకటేశ్వర్లు, రమణయ్య ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణస్వీకారం చేసిన పాలకవర్గం

సేవాలాల్ సేన మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలిగా పూజాబాయి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 6 : సేవాలాల్ సేన మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలిగా మున్సిపాలిటీ పరిధిలోని బాబూనాయక్ తండాకు చెందిన పూజాబాయిని జిల్లా అధ్యక్షురాలు భూక్యా ప్రవంతీమోహన్ ఏకగ్రీవంగా నియమించారు. మంగళవారం పట్టణంలో జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నందూలాల్, వినోద్ నాయక్, రాంబాబు, సురేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, G.VENKATA RAJI REDDY (Old Name), S/o. GANTA MOHAN REDDY, R/o. H.No. 1-1-956, Siddartha Nagar, Kazipet, Hanamkonda Dist., T.S., Here by declare that I have Changed My Name to GANTA VENKAT RAJI REDDY (New Name) NTW-0346

CHANGE OF NAME

★I, MAMIDALA ANNAPURNA (New Name), previously called MAMIDALA ANNAPOOORNA (Old Name), W/o. MAMIDALA PRAKASH, R/o. H.No. 1-9-965, Postal Colony, Near: Adalath, Hanamkonda Dist.- 506002, T.S., solemnly declare. NTW-16901

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-319433

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

చెరువు శిఖాన్ని ఆక్రమించడం దారుణం

నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

తొర్రూరు, ఫిబ్రవరి 6: మండలంలోని వెంకటాపురం గ్రామ శివారులోని బర్ల చెరువు మత్తడి కింది భూమిని ఆక్రమించడం దారుణమని దళితరత్న గుండాల నర్సయ్య తెలిపారు. బర్ల చెరువు మత్తడి కింద 10 గుంటల భూమి ఆక్రమణకు గురి కావడాన్ని నిరసిస్తూ మంగళవారం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.. దశాబ్దాల నుంచి గ్రామ శివారులోని బర్ల చెరువు మత్తడి కింద భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, దాదాపు 10 గుంటల భూమిని గ్రామానికి చెందిన శీలం ఐలయ్య ఆక్రమించి నాటు వేశాడని తెలిపారు. మత్తడి కింది భూమిని ఆక్రమించడం ద్వారా వానకాలంలో మత్తడి పోసే క్రమంలో నీరు బయటికి వెళ్లడం లేదన్నారు. ఇదే స్థలాన్ని గతంలో దళితులు శ్మశాన వాటికగా వినియోగించుకున్నారని గుర్తు చేశారు. పలుమార్లు తహసీల్దార్‌కు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. మత్తడి కింది భూమిని ఆక్రమించుకున్న వ్యక్తి భూస్వామి అని, అతడిపై ఫిర్యాదు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గ్రామ ప్రయోజనాల దృష్ట్యా మత్తడి కింది చెరువు శిఖం భూమిని అధికారులు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గుండాల యాకేందర్, యాదయ్య, వెంకన్న, వెంకటనర్సు, యాసారపు నాగార్జున్, శిలివెళ్ల శోభన్, యాసారపు సోమయ్య పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు చేయొద్దు

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న

డోర్నకల్, ఫిబ్రవరి 6 : డోర్నకల్ మున్సిపాలిటీపై అ సత్య ప్రచారాలు చేయొద్దని చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ మున్సిపాలిటీలో నిధుల దుర్వినియోగం జరిగిందని కొందరు సోషల్ మీడియాలో అసత్